Title Code:T/TG/2024/0625/0392/884
# వాయిస్ టుడే
www.Voicetodaynews.com
https://epaper.voicetodaynews.com
జనగాత్రం - మననేత్రం
ఆదివారం,
సెప్టెంబరు 14, 2025

# Special





# ఆది శ్రీనివాస్

# ప్రజానాయకత్వానికి ప్రతీక

## విద్యార్థి నాయకత్వం నుంచి ప్రభుత్వ విప్ వరకూ స్ఫూర్తిదాయక ప్రయాణం

**వాయిస్ టుడే : హైదరాబాద్**

ప్రత్యేకంగా నిలుస్తోంది. ప్రజా సమస్యల పరిష్కారానికి, అభివృద్ధి కార్యక్రమాల అమలుకు అంకితమై నేడు రాష్ట్ర ప్రభుత్వ విప్‌గా, వేములవాడ ఎమ్మెల్యేగా సేవలందిస్తున్నారు. విద్యార్థి నాయకత్వం నుంచి ప్రారంభమైన ఆది శ్రీనివాస్ ప్రస్థానం, ఓటములెదుర్కొన్నప్పటికీ వెనుదిరగకుండా చివరికి ప్రజల విశ్వాసాన్నీ గెలుచుకోవడం, రాష్ట్ర శాసనసభలో ప్రభుత్వ విప్‌గా బాధ్యతలు పొందడం ఒక స్ఫూర్తిదాయక గాథ. "ప్రజాసేవే నా ధ్యేయం" అన్న ఆయన నినాదం, రాబోయే రోజుల్లో వేములవాడను మరింత అభివృద్ధి దిశగా తీసుకెళ్తుందనే నమ్మకం స్థానికుల్లో ఉంది.

### ప్రారంభం విద్యార్థి ఉద్యమాల నుంచే

ఆది శ్రీనివాస్ 1966 సెప్టెంబర్ 15న జన్మించారు . విద్యార్థి దశ నుంచే ప్రజా సేవ పట్ల ఆసక్తి పెంచుకున్నారు. నిజామాబాద్ ఐటీఐ విద్యార్థి సంఘ కార్యదర్శిగా (1985-86) పనిచేసి, విద్యార్థుల సమస్యలు పరిష్కరించడంలో తన పటిమను చూపించారు. ఆ అనుభవమే ఆయనను రాజకీయ రంగంలో అడుగుపెట్టేలా చేసింది.

### కాంగ్రెస్‌తో ఆది ప్రస్థానం...

1987లో రుద్రంగి గ్రామ కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రటరీగా బాధ్యతలు చేపట్టిన ఆయన, 1991లో జిల్లా యువజన కాంగ్రెస్ జనరల్ సెక్రటరీగా ఎంపికయ్యారు. యువతను కాంగ్రెస్ వైపు తిప్పడంలో ఆయన ముఖ్యపాత్ర పోషించారు. 1995లో కేవలం 29 ఏళ్ల వయసులోనే జిల్లా పరిషత్ సభ్యుడిగా గెలిచి చరిత్ర సృష్టించారు. 1997లో ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ సభ్యుడిగా నియమితుల్కె, జడ్పీ కాంగ్రెస్ పార్టీ ఫ్లోర్ లీడర్‌గా పనిచేసి జిల్లా సమస్యలను ఉన్నత స్థాయికి చేర్చారు.

### గ్రామీణాభివృద్ధి కృషి..

2001-2003లో ఎంపీటీసీగా, 2003-2006లో మండల ప్రజా పరిషత్ అధ్యక్షుడిగా (ఎంపీపీ) వ్యవహరించారు. ఆయన పదవీకాలంలో వేములవాడ పరిసర గ్రామాల్లో రహదారులు, పాఠశాల భవనాలు, తాగునీటి పథకాలు, విద్యుత్ సమస్యల పరిష్కారంలో సాహసోపేతమైన నిర్ణయాలు తీసుకున్నారు.

### ఆలయ అభివృద్ధిలో విశేష కృషి

2005 నుంచి రెండు సార్లు శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవాలయ ట్రస్ట్ బోర్డు చైర్మన్‌గా కొనసాగారు. ఆలయ పునరుద్ధరణ, వసతి గృహాల నిర్మాణం, భక్తులకు సౌకర్యాలు కల్పించడంలో కీలక నిర్ణయాలు తీసుకోవడం ఆయన పాలనలో జరిగిన ప్రత్యేక ఘట్టాలు. ప్రజలు ఆయనను "ఆలయ సేవకుడు"లిగా అభివర్ణించారు.



### ఎన్నికల్లో సవాళ్లు .. పోరాటం...

**2009, 2010లో ఎమ్మెల్యే ఎన్నికల్లో పోటీ చేసి తన ధైర్యాన్నీ చాటుకున్నారు. 2014, 2018లో కూడా వేములవాడ నుంచి బరిలో నిలిచి ఓటమి ఎదురైనా వెనుదిరగలేదు. ఈ ధైర్యం, పార్టీ పట్ల అంకితభావం కారణంగానే ఆయనకు తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ కార్యదర్శి బాధ్యతలు అప్పగించబడ్డాయి.**

### ప్రజల ఆశీర్వాదం...

**ఇటీవలి ఎన్నికల్లో ప్రజల విశ్వాసం ఆది శ్రీవాస్ వైపు మొగ్గడంతో ఎమ్మెల్యేగా విజయం సాధించారు. ప్రభుత్వ విప్‌గా ఎంపికై శాసనసభలో కీలక స్థానాన్నీ పొందారు. నియోజకవర్గ అభివృద్ధి కోసం పలు పథకాలను అమలు చేస్తూ, ఆలయ అభివృద్ధి పనులను మరింత వేగవంతం చేస్తున్నారు.**

### ప్రజల అభిప్రాయాలు

ఆది గారు ఎప్పుడూ అందుబాటులో ఉంటారు. సమస్య ఏద్కెనా వెంటనే స్పంది స్తారు" అని స్థానిక రైతు చెబుతుండగా, ఆలయ అభివృద్ధికి ఆయన చేసిన కృషి మరువలేనిది" అని వ్యాపారవేత్తలు అభిప్రాయపడ్డారు. యువత చెబుతోంది: "విద్యార్థి దశ నుంచే ఆయన ప్రయాణం మాకు ఆదర్శం".

### ప్రత్యర్థుల అభిప్రాయాలు

విపక్ష నేతలు కూడా ఆయన పట్టుదలని అంగీకరిస్తూ, "ఆది శ్రీనివాస్ ఓడినా వెనుదిరగని నాయకుడు. పార్టీకి, ప్రజలకు అంకితమై ఉంటారు" అని

### అభివృద్ధి పనులు ...

**గత మూడేళ్లలో నియోజకవర్గంలో 200 కి.మీ రహదారుల నిర్మాణం**

**తాగునీటి పైపులైన్‌లు, చెరువుల పునరుద్ధరణ**

**15 పాఠశాల భవనాల నిర్మాణం, అప్‌గ్రేడ్**

**ప్రజల సమస్యల పరిష్కారానికి ప్రత్యేక హెల్ప్‌డెస్క్ ఏర్పాటు**



